సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ఓబన్న చరిత్ర చిరస్మరణీయం

- ఆయన జీవితం ఆదర్శనీయం : భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా
- పేదలకు పథకాలను అందజేస్తాం : ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

భూపాలపల్లి రూరల్, జనవరి 11 : తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, వారి జీవితం ప్రజలందరికీ ఆదర్శమని జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ అభివృద్ధి అధికారి శైలజ ఆధ్వర్యంలో ఓబన్న 217వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉయ్యాల వాడ నరసింహారెడ్డికి ఓబన్న ప్రధాన అనుచరుడిగా, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో అన్ని కలెక్టరేట్లలో వేడుకలు జరుగుతున్నాయని, వడ్డెర కులస్తుల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. కులాలకతీతంగా పేదలను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో జిల్లా వడ్డెర కుల సంఘం అధ్యక్షుడు గుంజ స్వామి, బీసీ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంగా గణపసముద్రం

గణపురం : పర్యాటక ప్రాంతంగా గణపసముద్రం సరస్సును అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం యాసంగి పంటల కోసం గణపసముద్రం ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే బోటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐబీ డీఈ బసవ ప్రసాద్, ఏఈలు మహేందర్, సమ్మారావు, నాయకులు అశోక్, రాజేందర్, చోటేమియా తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ములుగు రూరల్, జనవరి 11 : మండలంలోని మహ్మద్‌గౌస్‌పల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధి మంత్రి సీతక్కతోనే సాధ్యమన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నెల రోజుల్లోనే సీతక్క జిల్లాకు రూ.2.50 కోట్ల సీసీ రోడ్ల పనులు తీసుకొచ్చిందన్నారు. మేడారం జాతరకు రూ.75 కోట్లు మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోల్కొండ సుజాతా సురేశ్, కాం గ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చాంద్‌పాషా, తిప్పారపు కిషన్ పాల్గొన్నారు.

జాతర పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

తాగునీటి సరఫరా, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ పనులు ప్రారంభం

సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్న టెక్నీషియన్

తాడ్వాయి, జనవరి 11 : మేడారంలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 21 నుంచి మహా జాతర ప్రారంభం కానుండడంతో అమ్మవార్ల గద్దెలు, జాతర పరిసరాల్లో టెక్నీషియన్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జంపన్నవాగు, చిలకలగుట్ట, ఆర్టీసీ బస్టాండ్, గద్దెల ప్రాంగణంలో వీటిని అమర్చుతున్నారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జంపన్నవాగు స్నాన ఘట్టాలపై కొంగలమడుగు మొదలు చిలకలగుట్ట వరకు రెండు వైపులా బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. సుమారు రూ.5కోట్లతో 25 హెచ్‌పీ సామర్థ్యం గల 40 మోటర్లతో నీటిని ట్యాప్స్‌కు సరఫరా చేసేలా చర్యలు చేపడుతున్నారు. జాతర జరిగే నాలుగు రోజుల పాటు నిరంతరంగా నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు తాగునీటి సరఫరాను ప్రారంభించారు. వారం రోజుల క్రితం పనులు ప్రారంభించిన అధికారులు భక్తుల రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్యాప్స్‌ను ఏర్పాటు చేశారు. పైప్ లైన్ల పనులు పూర్తి కావడంతో గురువారం నీటిని సరఫరా చేసి టెస్టింగ్ నిర్వహించారు. ప్రతి ఆది, బుధ, గురువారాల్లో భక్తుల రద్దీని బట్టి ఆయా ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేయనున్నట్లు డీఈఈ సతీశ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

ములుగు రూరల్, జనవరి 11 : రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన ఘటన ములుగులో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ములుగుకు చెందిన కుంజ ఎల్లయ్య అతడి కుమార్తె స్వాతి, మనుమడితో కలిసి టీవీఎస్ ఎక్సెల్‌పై జాతీయ రహదారిపై వస్తున్నాడు. ఏటూరునాగారం నుంచి ములుగు వైపు వస్తున్న కారు ఢీకొట్టగా ఎల్లయ్య, స్వాతికి గాయాలయ్యాయి. 108 వాహనంలో వారిని ములుగు దవాఖానకు తరలించారు. డ్రైవర్ బస్టాండ్ వద్ద కారు ఆపి పరారైనట్లు స్థానికులు తెలిపారు. కాగా మరో ఘటనలో జంగాలపల్లి పెట్రోల్ బంక్ వద్ద మేడారం వెళ్లి వస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇంచర్లకు చెందిన అచ్చునూరి రవికి కాలు విరుగగా, అతడి భార్య శారదకు స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరు పిల్లలు క్షేమంగా ఉన్నట్లు చెప్పారు. కారు డ్రైవర్ సీహెచ్ రాజుగా గుర్తించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, SALLURI MANJULA RANI (New Name), previously called KARUPOJU MANJULA RANI (Old Name), and R/o. H.No. 40-1-74, Mamnoor, Near: IOB Bank, Khila Warangal Mandal, Warangal Dist.- 506166, T.S., India. and solemnly declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఎనిమిది జోన్లు.. 42 సెక్టార్లు

- మేడారం జాతర నిర్వహణకు అధికారుల నియామకం
- ఈ నెల చివరి నాటికి పనులు పూర్తి చేయాలి
- నిర్వహణలో నోడల్, సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం
- ఐటీడీఏ పీవో అంకిత్
- అదనపు కలెక్టర్ శ్రీజ, ఎస్పీ శబరీష్‌తో కలిసి ఉన్నతస్థాయి సమీక్ష

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న పీవో అంకిత్

తాడ్వాయి, జనవరి 11 : మహా జాతర నిర్వహణలో భాగంగా మేడారం ప్రాంతాన్ని మొత్తం ఎనిమిది జోన్లు.. 42 సెక్టార్లుగా విభజించి అధికారులను నియమించినట్లు ఐటీడీఏ పీవో అంకిత్ తెలిపారు. మేడారంలోని సమ్మక్క భవన్‌లో గురువారం అదనపు కలెక్టర్ శ్రీజ, ఎస్పీ శబరీష్‌తో కలిసి ఆయన ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ జాతర పరిసరాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పకడ్బందీగా చేపట్టడంతో పాటు జనవరి చివరి వారంలో పూర్తి చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. ములుగు జిల్లా పేరు ప్రతిష్టలు నిలబెట్టేలా అధికారులు పనిచేయాలని సూచించారు. జాతర నిర్వహణ మొత్తంలో నోడల్, సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం అని, ఇతర అధికారులను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించాలన్నారు. అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ ప్రతి జోనల్ అధికారి గత అనుభవాలతో జాతరలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. ముందస్తు మొక్కులు చెల్లించే భక్తులకు త్వరలోనే వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. జాతర సమయంలో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రహదారుల మరమ్మతులు కూడా త్వరలోనే పూర్తి చేయాలని, శానిటేషన్ పనులు ప్రత్యేక అధికారులు, మండల అధికారుల పర్యవేక్షణలో జరగాలన్నారు. జాతర కోసం ఆరువేల ఆర్టీసీ బస్సులను సిద్ధం చేశామని, మహిళలకు ఉచిత ప్రయాణాన్ని దృష్టిలో పెట్టుకుని అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ చెప్పారు. గతంలో 3,200 బస్సులు అందుబాటులో ఉండేవని, ప్రస్తుతం ఏడు జిల్లాల నుంచి 6వేల బస్సులను సిద్ధం చేశామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, డీఎంహెచ్‌వో అప్పయ్య, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఎస్పీ రవీందర్, డీపీవో వెంకయ్య, సంక్షేమ అధికారి ప్రేమలత, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, విద్యుత్ డీఈ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

భక్తులకు తప్పని తిప్పలు

చాటు గదులు లేక మహిళలు ఇబ్బందులు ■ కంకరపోసి వదిలేశారు

కంకరలో దిగబడిన వాహనాన్ని నెడుతున్న ప్రయాణికులు

తాడ్వాయి, జనవరి 11 : వనదేవతలను దర్శించుకునేందుకు ముందస్తుగా వస్తున్న భక్తులకు అవస్థలు తప్పడం లేదు. భక్తులు జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం ఆనవాయితీ. మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు చాటు గదులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. నలుగురు మహిళలు చీరెలను అడ్డుగా పట్టుకుంటే మరొకరు మార్చుకోవాల్సిన దుస్థితి ఉన్నది. ముందస్తు భక్తుల కోసం ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దుస్తులు మార్చుకునేందుకు శాశ్వత గదులు ఉన్నప్పటికీ వాటికి తాళాలు వేసి ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తాళాలు తీసి ఉంచాలని కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం

మహాజాతర అభివృద్ధి పనుల్లో భాగంగా ఆర్‌అండ్‌బీ అధికారులు ఊరట్టం స్తూపం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉన్న బీటీ రోడ్డు మరమ్మతు పనులను వారం రోజుల క్రితం చేపట్టారు. పాత రోడ్డును తొలగించిన కాంట్రాక్టర్ మొత్తం కంకర పోసి రోలింగ్ చేయకుండా వదిలేశాడు. దీంతో భక్తుల వాహనాలు కంకరలో దిగబడుతుండడంతో వాటిని తోసుకుంటూ రోడ్డు దాటుతున్నారు. అంతే కాకుండా కంకర రోడ్డుపై నుంచి వెళ్తున్న వాహనాలు అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకుపోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. పలువురు భక్తులకు గాయాలైన ఘటనలూ ఉన్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

106/2జీవోను రద్దు చేయాలి

ములుగురూరల్, జనవరి 11 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 106/2 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మహ్మద్‌గౌస్‌పల్లిలో లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లు జాతీయ రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవోను రద్దు చేయకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో అసోసియేషన్ అధ్యక్షుడు తోట భిక్షపతి, ఉపాధ్యక్షుడు కోల కోటి, సభ్యులు రతీశ్, ఆకుల శ్రీను, మర్రి రమేశ్, అజ్మీరా రవి, ఎస్ఎస్ రాజు, గాజుల సాంబయ్య, రాజు, రమేశ్, సలేంద్ర, భిక్షపతి పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

ములుగు రూరల్, జనవరి 11 : కేసులతో సంబంధం లేకుండా ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలను ఇవ్వాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు వీ దిలీప్ గురువారం ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో వేధింపులు, బెదిరింపులను లెక్క చేయకుండా ప్రతి గ్రామం నుంచి చాలా మంది ఆందోళనల్లో పాల్గొన్నారన్నారు. ఉద్యమకారులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం అభినందనీయమన్నారు. కేవలం జైలుకు వెళ్లిన వారికి, పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైన వారికే ఇండ్ల స్థలాలు ఇస్తామనడం ఉద్యమకారులను అవమానించడమే అని అన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యమానికి ఊపిరిలూదిన వారికి సైతం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇందుకు మంత్రి సీతక్క సైతం చొరవ చూపాలని కోరారు.

'ఉన్నతి'ని జయప్రదం చేయాలి

ములుగురూరల్, జనవరి11 : ఉన్నతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి, ఉన్నతి మండల నోడల్ అధికారి విజయమ్మ అన్నారు. గురువారం ఎంఈవో సామల శ్రీనివాసులుతో కలిసి ప్రార్థన సమయంలో కోయగూడెం జడ్పీ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉన్నతి అమలు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం కనకరాజు, ఉపాధ్యాయులు రాజేందర్, మల్లయ్య, దేవ్‌సింగ్, సతీశ్‌కుమార్, చంద్రమౌళి, మమత, వసంత, చేరాలు పాల్గొన్నారు.

పాఠశాల పునఃప్రారంభానికి సహకరించాలి

వెంకటాపూర్, జనవరి 11 : ప్రతి గ్రామ పంచాయతీలో ఒక పాఠశాల ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మండలంలోని రాజేశ్వర్‌రావుపల్లి గ్రామంలో పాఠశాల లేదని గుర్తించినట్లు జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ అర్షం రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు గురువారం గ్రామాన్ని సందర్శించి సర్పంచ్, గ్రామ పెద్దలతో కలిసి 2013లో పిల్లలు లేక మూతపడిన పాఠశాలను పరిశీలించారు. పాఠశాల పునఃప్రారంభించడానికి సహకరించాలని, ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామని గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ యాసం విక్రమ్ రాజు, మండల ఎంఐఎస్ కో ఆర్డినేటర్ సోమిడి కరుణాకర్, సీఆర్పీ గుగులోత్ దేవేందర్ పాల్గొన్నారు.

బస్సులు లేక ఇబ్బందులు

ములుగు రూరల్, జనవరి11 : ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం బస్సులు లేక ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంక్రాంతి పండుగ సెలవు రావడంతో హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్‌కు చేరుకున్నారు. మహిళలకు ఫ్రీ బస్సు సర్వీసులు నడుస్తున్న క్రమంలో బస్సులు సరిగా రాకపోవడంతో అవస్థలు పడ్డారు. గతంలో నడిచిన బస్సుల కంటే ప్రస్తుతం తగ్గించడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తున్నది. ఎప్పుడో ఒక బస్సు వస్తే పోటీ పడి ఎక్కుడంతో పాటు ప్రమాదమని తెలిసినా ఫుట్‌బోర్డుపై నిల్చుని ప్రయాణించాల్సి పరిస్థితి ఏర్పడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు బస్సులు అరకొరగా రావడంతో విద్యార్థులు, ప్రయాణికులతో బస్టాండ్ రద్దీగా మారింది. పండుగల సమయంలో బస్సు సర్వీసులు పెంచితే ఇలాంటి ఇబ్బందులు రావని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

ములుగు బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు, విద్యార్థులు

ఎంపిక పోటీలు

కృష్ణకాలనీ, జనవరి 11 : బెంగళూరు ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీ, మద్రాస్ ఇంజినీరింగ్ గ్రూప్స్ సెంటర్లలో ప్రవేశాలకు ఫిబ్రవరి 5 నుంచి 8 వరకు బాక్సింగ్, హాకీ, స్విమ్మింగ్‌పూల్, సెయిలింగ్ క్రీడల్లో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు భూపాలపల్లి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రఘు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 8 నుంచి 16 ఏళ్ల బాలురు ఈ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. పూర్తి వివరాల కోసం 9567345347 (స్విమ్మింగ్), 7892766021 (బాక్సింగ్), 7019397105 (సెయిలింగ్), 7204793183 (హాకీ) నంబర్లలో సంప్రదించాలని రఘు పేర్కొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మహాముత్తారం, జనవరి 11 : శాస్త్రీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు గురువారం ఆవిష్కరించారు. హెచ్ఎం మౌలానా, జన విజ్ఞాన వేదిక కన్వీనర్ దేవిసింగ్, అనిల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిప్టు ప్యాకెట్ల పంపిణీ

ఏటూరునాగారం, జనవరి 11 : మండలంలోని రొయ్యూరు, రాంపూర్, ముల్లకట్ట, శంకరాజుపల్లి, ఇప్పలగూడెం, అంబేద్కర్ నగర్‌లోని పాఠశాలలకు చెందిన విద్యార్థులకు గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం దుప్పట్లు, తినుబండారాలు, పేస్ట్, బ్రష్‌లు, సబ్బులు, పెన్నులు ఇతర గిప్ట్ ప్యాకెట్లు సమకూర్చారు. పలు చోట్ల ఏఎస్పీ సంకీర్త్ వీటిని విద్యార్థులకు అందజేసి మాట్లాడారు. పేద పిల్లలకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కంతి ముత్తయ్య, ముర్రం రాజేశ్, లక్ష్మణ్‌రావు, ఆది, శివ, నరాల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

గణిత వర్క్‌బుక్స్ అందజేత

ములుగు రూరల్ : ములుగు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 790 మంది విద్యార్థులకు డీఎన్ఆర్ ట్రస్ట్ వారు సమకూర్చిన గణిత వర్క్‌బుక్స్‌ను ఉపాధ్యాయులు గురువారం పంపిణీ చేశారు. జిల్లాలో పనిచేస్తున్న గణిత రిసోర్స్ పర్సన్లు కందాల రామయ్య, సైకం శ్రీనివాస్‌రెడ్డి సూచనల మేరకు ట్రస్ట్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి సుమారు రూ.60వేల విలువైన వర్క్‌బుక్స్‌ను ఉచితంగా అందించారు. వాటిని పాఠశాలల వారీగా విద్యార్థులకు అందించారు.

'ఎమ్మెల్యే కోమటిరెడ్డికి ములుగుపై అవగాహన లేదు'

ములుగురూరల్, జనవరి 11 : ములుగు జిల్లా రద్దు అనేది ఊహాగానాలే అని, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ములుగు ప్రాంతంపై అవగాహన లేదని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ ముంజాల భిక్షపతి గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ములుగు ఉమ్మడి రాష్ట్రంలోనే అతి పెద్ద రెవెన్యూ డివిజన్ కేంద్రమన్నారు. ములుగు జిల్లా తీసి వేసే ప్రయత్నాలు చేస్తే ఆదివాసీల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. మేడారం జాతరలో ములుగు జిల్లాకు సమ్మక్క-సారక్కగా నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు సమన్న, అశోక్, రాజేశ్, స్వామి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముంజాల భిక్షపతి గౌడ్

నర్సరీ పనులను పూర్తి చేయాలి

మహదేవపూర్, జనవరి 11 : హరితహారం నర్సరీ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో రవీంద్రనాథ్ జీపీ కార్యదర్శులు, సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండలంలోని కుదురుపల్లితో పాటు పలు గ్రామాల్లో జరుగుతున్న నర్సరీ పనులను ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏపీవో రమేశ్, పంచాయతీ కార్యదర్శి ఇందిర, ఉపాధిహామీ ఎప్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

సంకల్ప యాత్రను విజయవంతంగా నిర్వహించాలి

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంచాలకుడు యోగేశ్ మోహన్ దీక్షిత్

భూపాలపల్లి రూరల్, జనవరి 11 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపడుతున్నామని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంచాలకుడు యోగేశ్ మోహన్ దీక్షిత్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న సంకల్ప యాత్రపై కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి ఆయన సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామంలో యాత్రను విజయవంతంగా నిర్వహించాలన్నారు. కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యం నెరవేరేలా చూడాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

మల్హర్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంచాలకుడు యోగేశ్ మోహన్ దీక్షిత్ అన్నారు. మండలంలోని కొయ్యూర్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను గురువారం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రాజెక్టర్లను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలు, సౌకర్యాలను వివరిస్తున్నట్లు తెలిపారు. పోస్టల్ శాఖ, వైద్య సదుపాయాలు, విద్యపై విస్తృత ప్రచారం నిర్వహించాలని దీక్షిత్ సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ మల్హర్‌రావు, ఎంపీడీవో నరసింహమూర్తి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో విక్రమ్ కుమార్, లింగమూర్తి, మమత, అనిల్, కమల, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యోగేశ్ మోహన్ దీక్షిత్

సమావేశంలో మాట్లాడుతున్న జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాస్‌రావు

హాకీ పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం శ్రీనివాసరావు

భూపాలపల్లి రూరల్, జనవరి 11 : అంబేద్కర్ స్టేడియంలో ఈ నెల 18 నుంచి 21 వరకు నిర్వహించనున్న కోలిండియా స్థాయి హాకీ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన ఉన్నతాధికారులతో గురువారం సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం రైల్వే, బస్ స్టేషన్లలో అధికారులు, స్కౌట్స్‌ను నియమించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏజీఎం జ్యోతి, కేటీకే ఓసీ-2 పీవో వెంకట్రామిరెడ్డి, గ్రూప్ ఏజెంట్ రాజశేఖర్, ఎస్టేట్ మేనేజర్ కుమారస్వామి, ఏసీఎంవో పద్మజ, ఏరియా అధికారి ప్రతినిధి అజ్మీరా తుకారాం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్ వద్ద బీఆర్ఎస్ జిల్లా నాయకులు

పార్లమెంటు నియోజకవర్గ సమావేశానికి బీఆర్ఎస్ శ్రేణులు

ఏటూరునాగారం, జనవరి 11 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ నిజయోకవర్గ సమీక్ష సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతితో పాటు మండల నాయకులు పాల్గొన్నారు. సమీక్షలో గత ఎన్నికల్లో ఓటమి, వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం చేయాల్సిన కృషిపై చర్చించినట్లు నాయకులు తెలిపారు. వారి వెంట పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, నాయకులు అజ్మీరా ధరం సింగ్, తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్‌రావు, కూనూరు మహేశ్, మాదిరి రామయ్య, ఖాజాపాషా, కుమ్మరి చంద్రబాబు, కాళ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ప్రజా పాలన' డాటా ఎంట్రీ

మహదేవపూర్, జనవరి 11 : మండల కేంద్రంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ డాటా ఎంట్రీ తుది దశకు చేరుకున్నది. గురువారం మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్న డాటా ఎంట్రీ తీరును ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇప్పటివరకు సుమారు 95 శాతం డాటా ఎంట్రీ పూర్తయ్యిందన్నారు. ఎంపీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు సమ్మయ్య, రాజ్ కుమార్, దామోదర్ రెడ్డి, రాజు, అంజలి రెడ్డి, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జ